విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 51 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## బంగ్లా చొరబాటు దారులకు అండ

- ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
- రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

**పాట్నా**

ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి -మిగతా 3 లో




# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

### కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య

- కాంగ్రెస్‌కు బలమైన ఓటుబ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగింపు
- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

**న్యూఢిల్లీ**

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా -మిగతా 3 లో



## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

- రాహుల్ విమర్శలను ఖండించిన ఈసీ
- అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
- రాహుల్ విమర్శలపై మండిపడ్డ బీజేపీ నేతలు

**న్యూఢిల్లీ**

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో -మిగతా 3 లో



## నేపాల్ శాంతి స్థాపనకు మద్దతు


- నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,**

నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు -మిగతా 3 లో

## అన్ని మతాలను గౌరవిస్తాను

- సీజేఐ బీఆర్ గవాయ్



**ఢిల్లీ: ,**

అన్ని మతాలను గౌరవిస్తానని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న విష్ణు దేవుడి విగ్రహానికి చెందిన వివాదంపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న జవారి టెంపుల్‌లో -మిగతా 3 లో



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- 21న వెయ్యి స్తంభాల గుడిలో తొలి బతుకమ్మ
- గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,**

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. -మిగతా 3 లో

# స్కాలర్‌షిప్‌కు బ్రిటన్ ఓకే

### రాష్ట్ర విద్యార్థులకు ఇచ్చేందుకు అంగీకారం

- భారత బ్రిటిష్ హై కమిషనర్ తో సీఎం భేటీ
- కొత్త ఎడ్యుకేషన్ పాలసీని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి



**హైదరాబాద్,,**

: భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే -మిగతా 3 లో



## ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

- మూడు పాటలను రాయించిన బీఆర్ఎస్
- పాటలు విడుదల చేసిన కేటీఆర్

**హైదరాబాద్,**

ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బీఆర్ఎస్ రూపొందించిన బతుకమ్మ పాటల సిడిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. అవన్నీ రాజకీయ పాటలే కావడం గమనార్హం. పండగపూట సర్కారును విమర్శిస్తూ ఉయ్యాల అన్న చరణంతో ఈ పాటలను వండి వార్చారు. మార్పు మార్పని వలలో మనలను ముంచిండ్రే వలలో.. అంటూ ఓ పాట.. మార్పు మార్పని మనం చేయి గుర్తుకు ఓటేస్తే అంటూ మరో పాట.. ఆరు గ్యారెంటీలు ఉయ్యాలో ఆగమే జేసిండ్రు ఉయ్యాలో ...అంటూ మరో పాటను ఈ సందర్భంగా కేటీఆర్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ఆత్మ.. ఈ గడ్డకు పరిమితమైన పూల సింగిడి. ఆడబిడ్డల పండుగ.. ఈ పండగపూట పురాణ గాథలు, కథలు, రామాయణ, మహాభారత ఘట్టాలను పాటలుగా పాడుతూ ఉంటారు. -మిగతా 3 లో

## మరోమారు నగరంలో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు
- వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు

**హైదరాబాద్**



నగరంలో మరోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ- కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు -మిగతా 3 లో

## అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించి మాట్లాడు

- పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
- కేటీఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి


**ఖమ్మం,**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల -మిగతా 3 లో

## భారత్‌కు ట్రంప్ సర్కార్ మరో షాక్..

**ఇరాన్ పోర్టుపై ఆంక్షల మాఫీ రద్దు**



**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

వ్యూహాత్మకంగా కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ పోర్టులో కార్యకలాపాల నిర్వహణ కోసం 2018లో కల్పించిన ఆంక్షల మాఫీని రద్దు చేయనున్నట్లు అమెరికా ప్రకటించింది. దీంతో పోర్టు అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న భారత్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 29 నుంచి అమలులోకి రానున్న ఈ నిర్ణయం వెనుక ఇరాన్‌పై గరిష్ఠ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలన్నదే అమెరికా లక్ష్యంగా కనపడుతోంది. ఇరాన్ ఫ్రీడమ్ అండ్ కౌంటర్-ప్రొలిఫిరేషన్ చట్టం(ఐఎఫ్‌సీఏ) కింద 2018లో పోర్టు వద్ద వివిధ దేశాలపై విధించిన ఆంక్షలను అమెరికా మాఫీ చేసింది. దీంతో భారత్‌తోపాటు ఇతర దేశాలు అమెరికా ఆంక్షలు ఎదుర్కోకుండా పోర్టుపై తమ పనులను చేసుకునే వెసులుబాటు లభించింది. చాబహార్ పోర్టు భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. పాకిస్థాన్‌ను తాకకుండా అఫ్గానిస్థాన్, మధ్య ఆసియాకు ఇది వాణిజ్య మార్గాన్ని అందచేస్తోంది. ఇరాన్ పాలనను ఏకాకిని చేసేందుకు గరిష్ఠ స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలన్న విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ మంగళవారం(సెప్టెంబర్ 16) ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయం అమలులోకి వచ్చిన తర్వాత చాబహార్ పోర్టులో కార్యకలాపాలు సాగించే దేశాలపై ఐఎఫ్‌సీఏ కింద ఆంక్షలు అమలవుతాయని విదేశాంగ శాఖ హెచ్చరించింది. అమెరికా తీసుకున్న తాజా నిర్ణయం భారత్‌ను తీవ్ర సంకట స్థితిలోకి నెట్టివేయనున్నది.

## బోయింగ్‌పై అమెరికాలో దావా



**న్యూయార్క్ ప్రజా స్వేచ్ఛ**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఘటనలో మతులకు సంబంధించిన నాలుగు కుటుంబాలు విమాన తయారీ సంస్థ బోయింగ్‌పై అమెరికాలో దావా వేశాయి. ఈ పిటిషన్‌లో విడిభాగాల తయారీ సంస్థ హనీవెల్ పేరును కూడా చేర్చాయి. ఈ మేరకు ఆ కుటుంబాలు దాఖలు చేసిన ఈ దావాలో.. ఇంధన స్విచ్‌లు లోపభూయిష్టంగా ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించాయి. 787 డ్రీమ్‌లైనర్ విమానం డిజైన్, దాని విడిభాగాల అభివద్ధి సమయంలోనే లోపాలు వారికి తెలుసని.. అయినా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని పేర్కొన్నాయి. 'ఇంధన సరఫరా, విమాన థ్రస్ట్ నియంత్రణకు సంబంధించిన డిజైన్‌లో లోపం ఉంది' అని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. అంతేకాక.. అకస్మాత్తుగా వచ్చిపడే ప్రమాదాలను నిలువరించేందుకు ఆ రెండు సంస్థలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపాయి. స్విచ్‌లకు తనిఖీలు, మరమ్మతులు అవసరమని విమానాయాన సంస్థలను హెచ్చరించలేదని పేర్కొన్నాయి. వాటిని రీప్లేస్ చేసేందుకు అవసరమయ్యే విడిభాగాలను పంపించడం లో కూడా ఈ రెండు కంపెనీలు విఫలమైనట్టు తెలిపాయి. ఈ పిటిషన్‌పై బోయింగ్, హనీవెల్ సంస్థలు ఇప్పటి వరకు స్పందించలేదు. అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

**- చమోలీ జిల్లాలో ఇద్దరు మృతి**


**-ఏడుగురు గల్లంతు**



**డెహ్రాడూన్ ప్రజా స్వేచ్ఛ**

: ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం చమోలీ జిల్లాలో భారీ వర్షానికి కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందగా, మరో ఏడుగురు గల్లంతయ్యారు. నందానగర్‌లోని ధుర్మ గ్రామంలో 12 ఇళ్లు దెబ్బతిన్నాయి. ఆరు ఇళ్లు మట్టిపెళ్లల కింద కూరుకుపోయాయి. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ చర్యలు కొనసాగించారు. అత్యవసర సేవల కోసం ప్రత్యేక వైద్య బృందం అక్కడే ఉంది. మోఖ్ నదికి వరద పోటెత్తింది. కుంత్రీ, లగాపాలీ, కుండీ, బన్స్ వాడా గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు కోల్పోయిన వారిని పునరావాస కేంద్రాలకు తరలించామని అధికారులు వెల్లడించారు. కాగా, కొండచరియలు విరిగిపడిన ఘటనలో బిజెపి ఎంపి అనిల్ బలూనీ తృటిలో తప్పించుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. రాష్ట్రంలోని డెటహ్రాడూన్, చమోలిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. డెహ్రాడూన్‌లో మంగళవారం సంభవించిన భారీ వర్షాలకు 21 మంది మరణించగా, 17 మంది గల్లంతయ్యారు. బుధవారం రాత్రి చమోలి జిల్లాలో కుంభవృష్టి సంభవించింది. ఈ ఘటనలో 10 మంది గల్లంతయ్యారు.

## మామోగ్రామ్'తో గుండెజబ్బులూ వెలుగులోకి..



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

కేవలం మామోగ్రామ్, వయసు రికార్డుల ఆధారంగా మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదాన్ని అంచనావేయగల ఓ ఏఐ పరికరాన్ని పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఆస్ట్రేలియాలో 49 వేల మందికి పైగా మహిళలమామోగ్రామ్, మరణ రికార్డులను ఉపయోగించి ఈ ఏఐ పరికరానికి శిక్షణ ఇచ్చారని 'హార్ట్' వైద్య పత్రికలో ప్రచురితమైన అధ్యయనం పేర్కొన్నది. ఈ ఏఐ టూల్ ద్వారా ఒకే పరీక్షతో రొమ్ము క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదాన్ని గుర్తించటం సులభం అవుతుంది. 'మా కొత్త నమూనా మామోగ్రామ్ చిత్రంలో ఉండే కణజాలం లక్షణాలను విశ్లేస్తుంది. భవిష్యత్‌లో వచ్చే గుండె సమస్యలను కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది' అని పరిశోధకులు జెన్నిఫర్ చెప్పారు.

## ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయలేరు

**బెంగళూరు నుంచి స్టార్టప్ తరలిపోవడంపై డీకే**

**నెటిజన్ల తీవ్ర విమర్శలు**



**బెంగళూరు, ప్రజా స్వేచ్ఛ**

ఎవరైనా సరే ప్రభుత్వాన్ని బెదిరించ లేరు.. బ్లాక్‌మెయిల్ చేయలేరని, అది ఎంతమాత్రం పనిచేయదని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాజధానిలో మౌలిక వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని తాము తమ కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలిస్తున్నామంటూ ఒక లాజిస్టిక్స్ స్టార్టప్ సీఈవో ప్రకటించడం సంచలనం కలిగించింది. ఈ క్రమంలో డీకే శివకుమార్ మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. మౌలిక సదుపాయాల సంబంధిత సమస్యలతో ఏ కంపెనీ కూడా ఐటీ రాజధానిని వదిలి వెళ్లకుండా తమ ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. అయితే డీకే వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్ర విమర్శలు చేశారు.

## ఆన్‌లైన్‌లో మృతుల ఆధార్ డీయాక్టివేషన్

**యూఐడీఏఐ కొత్త సదుపాయం**




**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

చనిపోయినవారి ఆధార్‌ను ఆన్‌లైన్ ద్వారా డీయాక్టివేషన్ చేసే సదుపాయాన్ని యూఐడీఏఐ అందుబాటులో తెచ్చింది. మైఆధార్ పోర్టల్ ద్వారా మృతుల కుటుంబ సభ్యులు ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ పోర్టల్‌లో లాగిన్ అయ్యి అవసరమైన వివరాలను పొందుపరచి, మరణ ధ్రువీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసి, విజ్ఞాపనను సమర్పించాలి. భారత దేశ డిజిటల్ పరిపాలన ప్రయాణానికి ఈ ప్రక్రియ దోహదపడుతుంది. అలాగే చనిపోయిన వారి ఆధార్ బ్యాంకింగ్, ఆస్తి, సంక్షేమ పథకాల కోసం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. మరోవైపు ఈ ఏడాది ఆఖరి నాటికి ఇ-ఆధార్ మొబైల్ యాప్‌ను యూఐడీఏఐ అందుబాటులోకి తేనుంది. ఈ యాప్ ద్వారా పేరు, పుట్టిన తేదీ, చిరునామా, మొబైల్ నంబర్ లాంటి కీలక సమచారాన్ని మన స్మార్ట్‌ఫోన్‌లోనే నవీకరించుకోవచ్చు

## నిజమైన లౌకికవాదాన్ని విశ్వసిస్తా !

**సిజెఐ జస్టిస్ గవాయ్**




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

అన్ని మతాల పట్ల తనకు నమ్మకముందని, అన్ని ఆరాధనా స్థలాలను సందర్శిస్తానని, నిజమైన లౌకికవాదంలో తనకు ప్రగాఢమైన విశ్వాసముందని భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ స్పష్టం చేశారు. ధ్వంసమైన విష్ణుమూర్తి విగ్రహంపై తాను చేసిన వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర నిరసనలు, ఖండనలు వెల్లువెత్తుతున్న తరుణంలో 48 గంటల తర్వాత గవాయ్ గురువారం తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. 'నేను చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో ఎలా చిత్రీకరించబడుతున్నాయో ఒకరు నాతో చెప్పారు. నేను అన్ని మతాలను నమ్ముతాను, అన్నింటినీ గౌరవిస్తాను." అని చీఫ్ జస్టిస్ గవాయ్ కోర్టు గదిలో చెప్పారు. అక్కడే వున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, చీఫ్ జస్టిస్ తనకు దశాబ్ద కాలం నుండి తెలుసునని, ఆలయాలతో సహా అన్ని ఆరాధనా స్థలాల్లోనూ పర్యటించడం కూడా తనకు తెలుసునని చెప్పారు. దర్గాలు, గురుద్వారాలు కూడా సందర్శించానని, తనకు నిజమైన లౌకికవాదం పట్ల నమ్మకముందని పునరుద్ఘాటించారు. తాను చేసిన వ్యాఖ్యలు సందర్భానుసారం అర్థం చేసుకోకుండా అపార్థం చేసుకున్నారని, అందుకే ఈ సమస్య తలెత్తిందని చెప్పారు. అయినా భారత పురావస్తు శాఖ (ఎఎస్‌ఐ) ఆధ్వర్యంలో గల కట్టడాల పరిధిలోని వాటిపై తామెలా ఆదేశాలు జారీ చేయగలమని ఆయన ఎదురు ప్రశ్నించారు. వక్కసు ఇంకా తన మనస్సులో మెదులుతున్న సమయంలోనే ఈ పిటిషన్ విచారణకు వచ్చిందని చెప్పారు. మధ్యప్రదేశ్లోని జావరి ఆలయంలో ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహాన్ని పునర్నిర్మించాలని లేదా మార్చాలని లేదా పునరుద్ధరించాలని కోరతూ దాఖలైన పిటిషన్పై విచారణ సందర్భంగా ఈ నెల 16న చీఫ్ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో వుంది.

## పాక్-సౌదీ మధ్య కీలక రక్షణ ఒప్పందం..

**భారత్ ఏమన్నదంటే..?**




**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

దాయాది పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆ దేశ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యూహాత్మక రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. రెండు దేశాల్లో దేనిపైన అయినా దాడి జరిగితే అది ఇద్దరిపైనా జరిగిన దాడిగా భావిస్తారు. అప్పుడు రెండు దేశాలూ దాడి చేసిన దేశంపై పోరాడేలా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్-భారత్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ ఒప్పందం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఒప్పందంపై భారత్ తాజాగా స్పందించింది. ఈ ఒప్పందం పరిణామాలను అర్థం చేసుకునేందుకు అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి, అన్ని రంగాల్లో సమగ్ర జాతీయ భద్రతను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. 'పాక్-సౌదీ మధ్య వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదిరినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. జాతీయ భద్రతకు, అలాగే ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై చూపే ప్రభావాలను అధ్యయనం చేస్తున్నాం. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి, అన్ని రంగాల్లో సమగ్ర జాతీయ భద్రతను నిర్ధారించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

## శబరిమల విగ్రహాల బంగారం మాయం..

**దర్యాప్తునకు కేరళ హైకోర్టు ఆదేశం**



**కొచ్చి ప్రజా స్వేచ్ఛ**

సుప్రసిద్ధ శబరిమల దేవాలయంలోని ద్వారపాలకుల విగ్రహాల బంగారం మాయమవడంపై విజిలెన్స్ దర్యాప్తునకు కేరళ హైకోర్టు గురువారం ఆదేశించింది. ఈ విగ్రహాలకు బంగారు పూత పూయాలని ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు 2019లో నిర్ణయించింది. దీని కోసం స్పెషల్ కమిషనర్ నుంచి కానీ, కోర్టు నుంచి కానీ ముందస్తు అనుమతి తీసుకోలేదు. కనీసం సమాచారం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో వివాదం ప్రారంభమైంది. మొదట్లో ఈ విగ్రహాల బరువు 42.8 కేజీలు ఉండేది. కానీ చెన్నైలోని ఓ సంస్థకు చేరేసరికి వీటి బరువు 38.258 కేజీలు మాత్రమే ఉంది. అంటే 4.54 కేజీల బంగారం తగ్గిపోయింది. ఇది తీవ్రమైన లోపమని, దీనిపై దర్యాప్తు జరగాలని హైకోర్టు పేర్కొంది. ఈ ద్వారపాలకుల విగ్రహాలను 1999లో అధికారిక అనుమతులతో ఏర్పాటు చేశారు. వీటికి 40 ఏళ్ల వారంటీ ఉన్నప్పటికీ, ఆరేళ్లకే ప్లేట్లలో లోపాలు కనిపించాయి. దీనిపై దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించింది.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

(మొదటి తరువాయి)

వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది




ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

## బంగ్లా చొరబాటు దారులకు అండ

(మొదటి తరువాయి)

అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్నతప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

(మొదటి తరువాయి)

భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

(మొదటి తరువాయి)

భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

## అన్ని మతాలను గౌరవిస్తాను

(మొదటి తరువాయి)

ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహం ఉన్నది. అయితే ఆ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, దాని స్థానంలో మరో విగ్రహాన్ని ప్రతిష్టించాలని సుప్రీంకోర్టులో పిల్ వేశారు. ఆ పిల్‌పై మంగళవారం వాదనలు జరిగాయి. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.రాకేశ్ దలాల్ అనే వ్యక్తి పిటీషన్ వేశారు. మొఘల్ రాజుల కాలంలో డ్యామేజ్ అయిన విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అయితే సీజేఐ గవాయ్ ఆ పిల్‌పై స్పందిస్తూ.. ఇది నిజమైన పిల్ అని, ఏదైనా చేయమని వెళ్లి ఆ దేవుడినే అడుగు అని, విష్ణుభగవానుడికి వీర భక్తుడిని అని చెప్పుకుంటున్నావు కదా, అయితే పూజలు, ప్రార్థనలు చేయమని సీజేఐ అన్నారు. ఆ ఆలయం పురావస్తు శాఖ ఆధీనంలో ఉందని, కొత్త విగ్రహ ప్రతిష్టాపనకు పురావాస్తుశాఖ అనుమతి అవసరమని, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నట్లు సీజేఐ తెలిపారు.ఒకవేళ నువ్వు శైవానికి వ్యతిరేకం కాదనుకుంటే, ఖజురహో ఆలయ సమూహంలోనే పెద్ద శివలింగం ఉన్నదని, అక్కడకి వెళ్లి పూజలు చేయాలని పిటీషనర్‌ను సీజేఐ గవాయ్ కోరారు. ఖజురహో ఆలయంపై తాను చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారని సీజేఐ గవాయ్ అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని ఆయన చెప్పారు.

## అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

(మొదటి తరువాయి)

తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంగా ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని పొంగులేటి అన్నారు. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలను కున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్య ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

(మొదటి తరువాయి)

బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.



బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

(మొదటి తరువాయి)

తరతరాలుగా వస్తున్న పాటల మాదిరిగా రాజకీయ విమర్శలను చేస్తూ పాటలు రాసి పాడించి మరీ వాటిని ఆవిష్కరించారు. ఈ పాటలు నిజంగా బతుకమ్మ దగ్గర పాడేలాన ఉన్నాయా..? పాడుతారా..? అనేది పక్కన పెడితే బతుకమ్మ లాంటి పండుగను కూడా రాజకీయ వేదికగా వాడుకునేందుకు యత్నిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. మొన్నటి వరకు బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసింది కవితమ్మ.. బ్రాండ్ అంబాసిడర్ ఆమెనే అంటూ చెప్పిన వాళ్లు సడెన్‌గా ఇవాళ మాటమార్చేశారు. బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని పాటల విడుదల సందర్భంగా చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ ను తెలంగాణ నుంచి వేరు చేసి రేవంత్ రెడ్డి మహిళల హృదయాలను గాయపరిచారన్నారు. ఈ నేల స్వభావం తెలిసిన పాలన మళ్ళీ రావాలని అన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మూడు పాటలను స్పెషల్‌గా రాయించామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగను గొప్పగా నిర్వహించామని చెప్పారు. కోటి మంది మహిళలను బతుకమ్మ చీరలతో గౌరవించిన నాయకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తన పాలనలో ఆడపడుచులను కన్నతండ్రిలా చూసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మ మాయం చేశారంటూ విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బతుకమ్మ ఆడుకునే అవకాశం కేసీఆర్ ఇచ్చారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ కోసం లంబాడీ ఆడబిడ్డలు ఎదురుచూస్తుంటారని మాజీ ఎంపీ మాలోత్ కవిత చెప్పారు. తెలంగాణ జాగృతి సంస్థ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు బతుకమ్మ పండుగను కల్వకుంట్ల కవిత నిర్వహించే వారు. ఇందుకోసం ప్రత్యేకంగా పాటలు సిద్ధం చేసేవారు. అందులో రాజకీయాలకు తావులేకుండా బతుకమ్మ ప్రాశస్త్యాన్ని వివరించే అంశాలే ఉండేవి. ఇప్పుడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విడుదల చేసిన బతుకమ్మ పాటలన్నీ రాజకీయ పాటలే కావడం విమర్శలకు తావిస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తాను పుట్టిన ఊరు చింతమడక ఆహ్వానించింది. ఈ నెల 21న నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ పండుగకు రావాలంటూ గ్రామస్తులు కవితను ఆహ్వానించారు. కవితను సిద్దిపేట జిల్లా చింతమడక వాసులు ఆహ్వానించడం విశేషం. తెలంగాణ భవన్‌లో రాజకీయ పాటలను బీఆర్ఎస్ విడుదల చేయడం, కవిత చింత మడకలో బతుకమ్మ పండుగకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారాయి.

## స్కాలర్‌షిప్‌కు బ్రిటన్ ఓకే

(మొదటి తరువాయి)

యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

## మరోమారు నగరంలో భారీ వర్షం

(మొదటి తరువాయి)

ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపి

## సంపాదకీయం

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె

కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

# రాజకీయ పార్టీ అధినేతగా ఏఐ..

### నియమించిన జపాన్ పాత్ టు రీబర్త్ పార్టీ



**టోక్యో -ప్రజా స్వేచ్ఛ**

జపాన్‌లోని పాత్ టు రీబర్త్ రాజకీయ పార్టీ సారథ్య బాధ్యతలను కృత్రిమ మేధ (ఏఐ) చేపట్టబోతున్నది. మాజీ మేయర్ షింజి ఇషిమరు ఈ ఏడాది జనవరిలోనే ఈ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ ఏడాదిలో జరిగిన ఎగువ సభ ఎన్నికల్లో ఈ పార్టీకి చెప్పుకోదగ్గ విజయాలు లభించలేదు.దీంతో ఇషిమరు రాజీనామా చేశారు. ఈ పార్టీకి నామమాత్రపు అధినేతగా డాక్టొరల్ స్టూడెంట్ కొకి ఒకుముర (25) వ్యవహరిస్తారు. కొకి మాట్లాడుతూ, తమ పార్టీకి అధినేతగా ఏఐ వ్యవహరిస్తుందని చెప్పారు. సభ్యుల రాజకీయ కార్యకలాపాలను ఈ ఏఐ అధినేత నిర్దేశించదని తెలిపారు. సభ్యుల మధ్య వనరుల పంపిణీ వంటి నిర్ణయాలపై దృష్టి సారిస్తుందన్నారు.

# నేను మానవుల స్థానాన్ని భర్తీ చేయను

### మానవులకు సహాయకారినే
### పార్లమెంట్‌లో అల్బేనియా కొత్త ఏఐ మంత్రి ప్రసంగం



**టిరానా ప్రజా స్వేచ్ఛ**

అల్బేనియాలోని కృత్రిమ మేధ (ఏఐ) జనరేటెడ్ మినిస్టర్ డియెల్లా మొట్టమొదటిసారి గురువారం పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించింది. ఇది ప్రపంచంలోనే తొలి ఏఐ గవర్నమెంట్ మినిస్టర్. దీనిని గత వారం అల్బేనియా ప్రధాన మంత్రి ఎడి రమ నియమించారు. డియెల్లా (సూర్యుడు) మాట్లాడుతూ, రాజ్యాంగానికి నిజమైన ప్రమాదకారి యంత్రాలు కాదని, అధికారంలో ఉన్నవారు చేసే అమానుష నిర్ణయాలేనని చెప్పింది."నేను ఉన్నది మానవుల స్థానాన్ని భర్తీ చేయడానికి కాదు, వారికి సాయపడటానికే" అని చెప్పింది. తాను మానవుడిని కానందువల్ల తనను మంత్రిగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని వస్తున్న విమర్శలపై డియెల్లా స్పందిస్తూ, "రాజ్యాంగాలకు నిజమైన ప్రమాదం యంత్రాలు ఎన్నడూ కాదు, అధికారంలో ఉన్నవారు తీసుకునే అమానుష నిర్ణయాలే" అని చెప్పింది.

# పెళ్లి కోసం భారత్ వచ్చిన అమెరికా మహిళ.. హత్య చేసిన కాబోయే భర్త

**చండీగఢ్ ప్రజా స్వేచ్ఛ**

అమెరికా పౌరురాలైన మహిళ ఎన్నారై వ్యక్తిని పెళ్లి చేసుకునేందుకు భారత్ వచ్చింది. అయితే వృద్ధుడైన కాబోయే భర్త ఆమెను హత్య చేయించాడు. చంపిన వ్యక్తి ఆ వృద్ధురాలి మృతదేహాన్ని తగులబెట్టాడు. ఆ మహిళ మిస్సింగ్‌పై దర్యాప్తు చేసిన పోలీసులు ఆమె హత్యకు గురైనట్లు తెలుసుకున్నారు. భారత సంతతికి చెందిన 71 ఏళ్ల రూపిందర్ కౌర్ పంధేర్ అమెరికా పౌరురాలు. బ్రిటన్ పౌరుడైన 75 ఏళ్ల ఎన్నారై చరణ్‌జిత్ సింగ్ గ్రెవాల్ ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. పంజాబ్‌లోని లూధియానాలో నివసిస్తున్న అతడు, ఇండియాకు రావాలని ఆమెను ఆహ్వానించాడు.కాగా, రూపిందర్ కౌర్ పంధేర్ అమెరికాలోని సియాటిల్ నుంచి పంజాబ్‌లోని లూధియానాకు జూలైలో చేరుకున్నది. ఆ తర్వాత ఆమె అదృశ్యమైంది. జూలై 24న మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో అమెరికాలోని సోదరి కమల్ కౌర్ ఖైరా



అనుమానించింది. జూలై 28న ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఆమె అలెర్ట్ చేయడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.మరోవైపు రూపిందర్ కౌర్ మిస్సింగ్‌పై లూధియానా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మల్హా పట్టికి చెందిన సుఖ్జీత్ సింగ్ సోను ఆమెను హత్య చేసినట్లు తెలుసుకున్నారు. అతడ్ని అరెస్ట్ చేసి ప్రశ్నించారు. అమెరికా మహిళను తన ఇంట్లో చంపి మృతదేహాన్ని స్టోర్‌రూమ్‌లో తగలబెట్టినట్లు పోలీసులకు చెప్పాడు. రూ.50 లక్షలు ఇస్తానని, రూపిందర్ కౌర్‌ను హత్య చేయాలని చరణ్‌జిత్ సింగ్ చెప్పడంతో ఈ పని చేసినట్లు వెల్లడించాడు. కాగా, పరారీలో ఉన్న చరణ్‌జిత్ సింగ్ గ్రెవాల్‌ను హత్య కేసులో నిందితుడిగా చేర్చినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పెళ్లి కోసం భారత్ రాకముందు భారీ డబ్బును రూపిందర్ కౌర్ అతడికి ట్రాన్స్‌ఫర్ చేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆర్థికపరమైన కారణాల వల్ల చరణ్‌జిత్ సింగ్ ఆమెను హత్య చేయించాడని వివరించారు. అమెరికాలో ఉంటున్న ఆమె కుటుంబానికి హత్య సమాచారం ఇచ్చినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.

# అబుదాబిలో తొలి డ్రైవర్‌లెస్ డెలివరీ వాహనం




**అబుదాబి: ప్రజా స్వేచ్ఛ**

అబుదాబి తన తొలి అటానమస్ (డ్రైవర్ రహిత) డెలివరీ వాహనం పైలట్ ప్రోగ్రామ్‌ను మస్దర్ సిటీలో ప్రారంభించింది. స్థానిక టెక్నాలజీ, లాజిస్టిక్ సంస్థలతో కలిసి ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో దీనిని అభివృద్ధి చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత లాజిస్టిక్స్‌ను రోజువారీ జీవితంలో ఉపయోగించుకునేందుకు చేపట్టిన మొదటి కార్యక్రమం ఇదే. ఈ వాహనాలను ఆటోగో అభివృద్ధి చేసింది. వీటికి డ్రైవర్లు అవసరం లేదు. కృత్రిమ మేధ, అడ్వాన్స్‌డ్ స్మార్ట్ మొబిలిటీ సిస్టమ్స్‌తో ఇవి పని చేస్తాయి. వెహికల్‌కు అబుదాబి మొట్టమొదటి అధికారిక లైసెన్స్ ప్లేట్‌ను మంజూరు చేసింది.

# అమెరికా క్యాపిటల్ భవనం ఎదుట ట్రంప్ బంగారు విగ్రహం ఏర్పాటు



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఎట్టకేలకు వడ్డీరేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాదాపు 9 నెలల తర్వాత అంచనాలకు తగ్గట్టుగానే కీలక వడ్డీరేటుకు పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. తాజా నిర్ణయంతో ప్రస్తుతం వడ్డీరేట్ల శ్రేణి 4-4.25 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా క్యాపిటల్ భవనం వెలుపల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బంగారు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బిట్‌కాయిన్ పట్టుకుని ఉన్న 12 అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.డిజిటల్ కరెన్సీ భవిష్యత్తు, ద్రవ్య విధానం, ఆర్థిక మార్కెట్లలో ప్రభుత్వ పాత్ర గురించి చర్చించుకునేందుకే ఈ భారీ బంగారు విగ్రహం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహానికి క్రిప్టోకరెన్సీ పెట్టుబడిదారులు నిధులు సమకూర్చినట్లు తెలుస్తోంది. ట్రంప్ బంగారు విగ్రహానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలావుంటే ఈ ఏడాది మరో రెండుసార్లు వడ్డీరేట్లను ఫెడ్ తగ్గించే వీలుందన్న అంచనాలున్నాయి.

# ప్రపంచానికి చక్రవర్తి కాదు

### ట్రంప్‌పై లూలా ఆగ్రహం
### డోనాల్డ్‌తో సంబంధాలు లేవని స్పష్టీకరణ

**ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో తనకు ఎలాంటి సంబంధాలు లేవని బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా స్పష్టం చేశారు. ట్రంప్ ప్రపంచానికి చక్రవర్తి ఏమీ కాదని ఎద్దేవా చేశారు. లూలా బీబీసీకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ బ్రెజిల్ వస్తువులపై ట్రంప్ విధించిన యాభై శాతం సుంకాలు 'రాజకీయపరమైనవ'ని వ్యాఖ్యానించారు. కాఫీ, మాంసం వంటి బ్రెజిల్ ఉత్పత్తులను ఉపయోగించే అమెరికా



వినియోగదారులు ఇక ఎక్కువ మొత్తంలో చెల్లింపులు జరపాల్సి ఉంటుందని హెచ్చరించారు. బ్రెజిల్‌తో సంబంధాల విషయంలో ట్రంప్ పాల్పడుతున్న తప్పిదాలకు అమెరికా ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని చెప్పారు. ట్రంప్‌తో చర్చించడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని బీబీసీ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు లూలా సమాధానమిస్తూ ఆయన ఎన్నడూ సంప్రదింపులను కోరుకోలేదని తెలిపారు. లూలా తనకు ఎప్పుడైనా ఫోన్ చేయవచ్చునని ట్రంప్ చెబుతున్నారని, అయితే ఆయన ప్రభుత్వంలోని వారికి చర్చలు ఇష్టం లేదని అన్నారు. అమెరికా విధించిన సుంకాలను గురించి వార్తా పత్రికల ద్వారా తెలుసుకున్నానని అంటూ టారిఫ్‌పై సామాజిక మాధ్యమంలో ప్రకటన చేసినందుకు ట్రంప్‌పై విమర్శలు కురిపించారు. సమాచారం అందించేందుకు ఇది 'నాగరిక' పద్ధతి కాదని ఎత్తిపొడిచారు. ట్రంప్ తన పోర్టల్‌లో వాటిని ప్రచురించారని గుర్తు చేశారు. ట్రంప్‌తో తన సంబంధాలు సరిగా లేకపోయినప్పటికీ అమెరికా మాజీ అధ్యక్షులు, బ్రిటన్ మాజీ ప్రధానులతో పాటు ఈయూ, చైనా, ఉక్రెయిన్, వెనిజులా, ఇతర దేశాలతో మంచి సంబంధాలే

# పెట్టుబడుల కోసం ఢిల్లీకి







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-నేడు పబ్లిక్ అఫైర్స్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**-కార్ల్స్‌బర్గ్, అమెజాన్, కార్గైల్, గోద్రెజ్, ఉబర్ ప్రతినిధులతో సమావేశాలు**
**-న్యూజెర్సీ గవర్నర్ మర్ఫీ, డబ్ల్యూఈఎఫ్ అధ్యక్షుడు బ్రెండేతో సీఎం భేటీ**
**-రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్న కార్ల్స్‌బర్గ్**

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రానికి పెట్టుబడుల కోసం పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో భేటీకానున్నారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా బిజీబిజీగా గడపనున్నారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మీడియా, న్యాయ, ఇతర రంగాల సంస్థలు సభ్యులుగా ఉన్న 'పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా' 12వ వార్షిక సదస్సులో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగిస్తారు. కార్ల్స్‌బర్గ్, అమెజాన్, కార్గైల్, గోద్రెజ్, ఉబర్ తదితర సంస్థల ప్రతినిధులతో విడివిడిగా భేటీ అయి.. రాష్ట్రంలో పెట్టుబడులు, ప్లాంట్ల విస్తరణపై చర్చిస్తారు. సదస్సుకు ముందు తాజ్‌ప్యాలెస్ హోటల్‌లో అమెరికాలోని న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.మర్ఫీతో, తర్వాత ప్రపంచ ఆర్థిక సంస్థ (డబ్ల్యూఈఎఫ్) అధ్యక్షుడు బోర్జ్ బ్రెండేతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ ఏడాది జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దవోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్.. తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని బోర్జ్ బ్రెండేను కోరారు. తాజాగా మళ్లీ ఆయనతో సీఎం భేటీకానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ కలవనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర నిధులు, సహాయం కోరనున్నారు. కాగా, డెన్మార్క్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ మద్యం తయారీ సంస్థ కార్ల్స్‌బర్గ్ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైంది. సీఎంతో ఆ సంస్థ ప్రతినిధుల భేటీ అనంతరం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

# గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ






ప్రజా స్వేచ్ఛ
**శేరి లింగంపల్లి ప్రతినిధి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి(ఎం ఈ ఓ) వెంకటయ్య,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మరియు శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి లోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని,నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని,మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు.మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి, పూజ కార్యక్రమం లో పాలుగోన్నా

**-బిసం చెన్నకేశవ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా సీడీసీ మాజీ చైర్మన్**



**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బ్రహ్మంగారి గుడి ఆవరణంలో విశ్వకర్మ జయంతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి పాలమూరు జిల్లా సీడీసీ మాజీ చైర్మన్ బీసం చిన్నకేశవరెడ్డి.యూత్ మండల అధ్యక్షులు పసుపుల నెహ్రూ, మాజీ వార్డు సభ్యులు సింధు వెంకటేష్, రాజకుమార్ రెడ్డి, విశ్వమోహన్, ఆనంద్, రమేష్, రవికుమార్ చారీ, భాస్కరచారీ, సురేందర్ చారి, శ్రీనివాస్ చారి, రవీందర్ చారి, వడ్ల ఆంజనేయులు తదితరులు పాలుగోన్నారు.

# సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు ఏవో సైదులు పెద్దమందడి



ప్రజా స్వేచ్ఛ
**వనపర్తి జిల్లా ప్రతినిధి.**

రైతులకు సబ్సిడీపై ఇస్తున్న వ్యవసాయముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని పెద్దమందడి మండల వ్యవసాయ అధికారి సైదులు తెలిపారు, రైతులు ఎస్ఎంఏఎం పథకం 2025 గాను, మండలానికి మొదటి విడతలో పరికరాలు రోటోవేటర్స్,బ్రష్ కట్టర్,కల్టివేటర్స్ /కేజ్ వీల్స్,సీడ్ కమ్ ఫర్టి డ్రిల్,చేతి పంపులు మరియు బాటరీ పంపులు, పవర్ స్ప్రేయర్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 20-09-2025. అప్లికేషన్ ఫారం నింపి పట్టాదార్ పాస్ బుక్,మరియు ఆధార్ కార్డు, జత చేసి మీ క్లస్టర్ ఏఈవో లకు అందజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం



ప్రజా స్వేచ్ఛ భైంసా ప్రతినిధి

ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత గా విధులు నిర్వహిస్తున్న మురళి అనే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిర్మల్ జిల్లా కలెక్టర్,అభిలాష్ బిస్తా, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగాఅవార్డు స్వీకరించిన సందర్భంగా భైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ గ్రూప్ గురువారం ఘనంగా సన్మానించింది,ఉత్తమ అవార్డు స్వీకరించడం కాలానికి గర్వకారమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారుఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు, ముధోల్ మండల కేంద్రంలోని రవీంద్ర పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న మురళి మన కాలానికి గర్వకారమైన వ్యక్తిగా మాజీ కౌన్సిలర్ చందులాల్ అభివర్ణించారుఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోహన్,ఆరే మరాఠా సంఘం ప్రతినిధి అవధూత్ పటేల్, మున్నూరు కాపు సంఘం నాయకులు రాములు,రజక సంఘం నాయకులు భూమన్న తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి

తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సోదరుల ఆకాంక్ష రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వ రెండు లక్షల ఉద్యోగాల కల్పన,ప్రభుత్వ జాబ్ క్యాలెండర్,గ్రూప్1 లో జరిగిన అవకతవకల ప్రభుత్వం వైఫల్యం కారణంగా గత సంవత్సరం కాలంగా నష్టపోతున్న విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన అశోక్ ని పోలీసులు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కి వెళ్లి అశోక్ నిపరామర్శించి వారి ఆరోగ్యం గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఏర్పాటు కోసం కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం



ప్రజా స్వేచ్ఛ
**రామన్నపేట ప్రతినిధి**

నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి 500 మంది సంతకాల సేకరణతో కూడినటువంటి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి,డిలిమిటేషన్ కమిటీకి సిఫారస్ చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య,అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య,ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్లు గోపాల్,బొడ్డు శంకరయ్య,నల్ల నరేందర్ గంగాపురం యాదయ్య,కూనూరు కృష్ణ, యం.డి ఫజల్,గడ్డం యాదగిరి,నరేందర్,నర్సింహ్మా చారి,యం.డి ఇమామ్, గంగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపులో ప్రేమ్ నగర్ బి బ్లాక్ పట్టించుకోని జి.హెచ్.ఎం.సి విభాగం



ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి

ప్రేమ్ నగర్ బి బ్లాక్ రైల్వే బ్రిడ్జి సమీపంలో చర్చ్,మసీదు, నుండి నల్ల పోచమ్మ టెంపుల్ దాకా మంజీరా వాటర్ వాల్స్, డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నిత్యం ఓపెన్ గా ఉండడం వలన చెత్త చెదారంతో నిండిపోతున్న రోడ్లు ఒక్కరోజు కూడా వచ్చి క్లీన్ చేయని జిహెచ్ఎంసి సిబ్బంది వాగులు వంకలై పారుతున్న డ్రైనేజీ వాటర్ వర్షపు నీరు నడవడానికి ఇబ్బందిగా ఉండడం వలన కాళ్లకు కవర్లు కట్టుకుని నడుస్తున్న వృద్ధులు 60% ప్రజల కాళ్లు ఎలర్జీ తో ఖరాబ్ అయ్యాయి ప్రతిరోజు ఇదే సమస్య జిహెచ్ఎంసి సిబ్బంది రావడం చూడడం రాజకీయ నాయకులు చూడడం వెళ్ళిపోవడం తప్ప పరిష్కారం లేదు విష జ్వరాలు వస్తున్నాయి ఇంచుమించు 100 కుటుంబాల సమస్య ఇది ప్రధాన సమస్య దీని పై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని కాలని ప్రజలు అధికారుల కి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో బాలింగ్ గౌతమ్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ
**శేరిలింగంపల్లి ప్రతినిధి**
జనహృదయ నేత,స్నేహశీలి, శ్రేయోభిలాషి,పేద ప్రజల పక్షపాతి,ఆత్మీయులు,ప్రియతమ నాయకులు మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హాఫిజ్ పెట్ 109 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం రంజిత్ రెడ్డి నివాసంలో వారిచే కేక్ కట్ చేయించిశాలువాతో సత్కరించి భారీ గజమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్,సయ్యద్ సాదిక్, రాము,డోనాల్డ్,మల్లేష్ గౌడ్,సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో లీగల్ క్లినిక్ ఏర్పాటు

### హాజరైన లీగల్సేల్ సభ్యులు బత్తుల గణేష్





ప్రజా స్వేచ్ఛ **వలిగొండ ప్రతినిధి**
మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోతుకుంట నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం,స్పెషల్ ఆఫీసర్ టీ దుర్గ సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్దులు దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు.విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం,మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు,బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్దులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలి

### పన్నాల కొండల్ రెడ్డి ఘట్కేసర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి




**ఘట్కేసర్, ప్రజా స్వేచ్ఛ**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు రుణమాఫీ రిలే నిరాహారదీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. రైతులకు మద్ధతుగా దీక్షలో కూర్చుని సంఘీభావం తెలియజేసిన ఘట్కేసర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలోని రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు.అధికారంలోకి రాకముందు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను నిండా ముంచిందని.ప్రభుత్వం వెంటనే రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ చేసే వరకు రైతులకు అండగా ఉంటానని ఆయన అన్నారు.

# రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే రూ.2 కోట్ల విరాళం

### సీఎంకు అందజేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్





**మిర్యాలగూడ ప్రజా స్వేచ్ఛ**
తన నియోజకవర్గంలో రైతుల సంక్షేమం కోసం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రూ.2 కోట్ల విరాళాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. తన కుమారుడు సాయిప్రసన్న, కోడలు వెన్నెల రిసెప్షన్ ఘనంగా చేయాలని ఎమ్మెల్యే భావించారు. అయితే, రిసెప్షన్‌కు అంత ఖర్చు వద్దంటూ చెప్పి.. ఆ డబ్బులను రైతుల సంక్షేమం కోసం వినియోగించాలని కొడుకు, కోడలు కోరారు. దాంతో ఎమ్మెల్యే గురువారం కుటుంబ సభ్యులతో వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి రూ. 2కోట్లు అందజేశారు. నియోజవర్గంలో లక్షమంది రైతులకు బస్తా యూరియా చొప్పున ఉచితంగా అందజేయాలని ముఖ్యమంత్రిని కోరినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారి వెంట నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, బీఎల్అర్ సతీమణి మాధవి, కుమారుడు బత్తుల సాయి, ఈశ్వర్ రెడ్డి ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డి. వెంకటస్వామి గ్రామ సెక్రెటరీ

ప్రజా స్వేచ్ఛ
**పెద్దమందడి/వనపర్తి**
పెద్దమందడి మండలం,వెలటూర్ గ్రామం లోని, న్యూ గ్రామపంచాయతీ కార్యాలయం సముదాయంలో, బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. జగదీశ్వర్ రెడ్డి (మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు) హాజరైనారు.స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తల్లి,తెలంగాణ అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని పంచాయతీ సెక్రటరీ ఆవిష్కరించారు
ఈ సందర్భంగా జగదీ శ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకొని,వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర సీఎం. నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన




దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి,ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామ సెక్రెటరీ డి.వెంకట్ స్వామి మాట్లాడుతూ,ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు.పదేళ్ల తరువాత మళ్లీ ప్రజల చేతిలోకి రేషన్ కార్డులు చేరడంతో రేషన్ షాపుల వద్ద ఉత్సాహం నెలకొన్నదని అన్నారు.పేదల ఆహార భద్రతకు భరోసాగా నిలిచిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ఫూర్తితో ఉగాది పండుగ నుంచే ప్రభుత్వం సన్నబియ్యం ఉచిత పంపిణీని ప్రారంభించిందని వివరించారు. ఈ సందర్భంగా బాల భవన్,నాట్య మయూరి, నృత్య శిక్షణ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు), గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.జి.ప్రేమ్ సాగర్,డిఎస్. మహేష్,గ్రామ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే శేఖర్, జిఎల్.అనంతరెడ్డి, జిఎల్.మహేశ్వర్ రెడ్డి,కావలి రాజు, మిల్లర్ రాజు,జి. మల్లయ్య,కుమ్మరి కొండన్న, డి.శేఖర్,చంద్ర శేఖర్ రెడ్డి,కుమ్మరి శేఖర్, ఆశా వర్కర్స్ మమత, కాజమ్మ, పాల్గొన్నారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు



**మెట్ పల్లి- ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణంలోని ఐక్యుమైండ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌరవ దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. రఘు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ చాయ్ వాలా నుండి దేశ ప్రధాని గా ఎదిగిన తీరు యువత అందరికి ఆదర్శం అని భారతదేశాన్నీ ప్రపంచ పటంలో సమున్నతంగా తీర్చిదిద్దే మన ప్రియతమ ప్రధాని మోడీ గారి స్ఫూర్తితో యువత అందరూ గొప్ప లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని చేరుకోవాలని కోరారు. నైపుణ్య శిక్షణతో ముందుకు సాగాలని, యువత, విద్యార్థుల విషయంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ కూడా ఎల్లపుడు ముందు వుంటారు అని అందుకు నిదర్శనమే నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ పుస్తకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యుమైండ్స్ సీఈవో యాసీన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బిస్మిల్లా యాసిన్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

# చింతలపేట మాజీ సర్పంచ్ చిన్నయ్య ను పరామర్శించిన యాదవ సంఘం నాయకులు



**మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి మండలం చింతల పెట్ గ్రామ మాజీ సర్పంచ్ తోట్ల చిన్నయ్య యాదవ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా గురువారం ఆయనను అలాగే చిన్నయ్య యాదవ్ అన్న కొడుకు తొట్ల మహేందర్ యాదవ్ లను అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమార్ మల్లేష్ యాదవ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ పరామర్శించారు ఆయన తండ్రి మరణానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంఘ గంగారాజం యాదవ్, బండారి వెంకటేష్ యాదవ్ కలుసాని రాజన్న యాదవ్, సుధాకర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్ యాదవ్, ఎట్టం మల్లేష్ యాదవ్, సతీష్ యాదవ్, డా.రాజగంగరాజం యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్..

### ఆ యాప్స్‌లో ఇక రెంట్ పేమెంట్స్ బంద్..!




క్రెడిట్ కార్డు యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ భారీ షాక్ తగిలింది. భారత్‌లోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్ సహా పలు యాప్‌లలో క్రెడిట్ కార్డు రెంట్ పేమెంట్స్ సర్వీస్‌ను నిలిపివేశాయి. ఆర్‌బీఐ ఆదేశాల నేపథ్యంలో సర్వీసులను నిలిపివేశాయి. సెప్టెంబర్ 15న ఆర్‌బీఐ జారీ చేసిన పేమెంట్ అగ్రిగేటర్ , పేమెంట్ గేట్‌వే మార్గదర్శకాల మేరకు ఆయా కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నది. ఆయా నిబంధనలు ఆర్‌బీఐ కఠినతరం చేసింది. ఆయా సంస్థలతో నేరుగా సంబంధం లేని సంస్థలకు చెల్లింపులను సులభతరం చేయకూడదంటూ మార్గదర్శకాల్లో ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. కేవైసీ వెరిఫికేషన్ పూర్తయిన మర్చంట్స్‌కు మాత్రమే చెల్లింపుల ప్రాసెస్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. రెంట్ పేమెంట్స్ విషయంలో ఎవరూ రిజిస్టర్డ్ వ్యాపారులు కాకపోవడంతో ఆయా కంపెనీలు రెంట్‌పేమెంట్స్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. వాస్తవానికి చాలామంది క్రెడిట్ కార్డు యూజర్లు రెంట్ ఆప్షన్‌తో డబ్బులను ఖాతాలకు మళ్లించి వాడుకునే విషయం తెలిసిందే. దాంతో వారందరికీ ఈ నిర్ణయంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వాస్తవానికి ఫిట్‌టెక్ కంపెనీలు అందిస్తున్న రెంట్ సేవలను ఉపయోగించుకొని చాలామంది డబ్బులను బ్యాంకులకు మళ్లిస్తున్నట్లుగా ఇప్పటికే చాలా బ్యాంకులు గుర్తించాయి. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ జూన్ 26న క్రెడిట్ కార్డ్ కస్టమర్లకు పంపిన ఈ మెయిల్‌లో ఫిన్‌టెక్ యాప్‌ల ద్వారా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే అద్దె చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ.3వేల నుంచి ఒకశాతం వరకు రుసుమును విధించనున్నట్లు తెలిపింది. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ రెంట్ పేమెంట్స్‌పై రివార్డ్ పాయింట్లను నిలిపివేశాయి.

## దిగివస్తున్న పసిడి ధరలు.. కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్..!



బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిస్తున్నాయి. వరుసగా రెండోరోజు ధరలు గణనీయంగా తగ్గాయి. ఇటీవల పసిడి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతూ సరికొత్త గరిష్టానికి చేరిన విషయం తెలిసింది. తాజాగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతుండడంతో అందరూ ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.600 తగ్గడంతో తులం ధర రూ.1,13,200కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి రూ.500 తగ్గి తులం రూ.1,12,800కి తగ్గింది. అయితే, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పతనమయ్యాయి.బుధవారం రాత్రి ఫెడ్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాదాపు తొమ్మిది నెలల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించడం విశేషం. ఈ క్రమంలో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ తగ్గిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మరో వైపు ఈ ఏడాది చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను అవకాశం ఉందని అంచనా. ఇదే జరిగితే ధరలు మరింత తగ్గే అవకాశం ఉన్నది. విదేశీ మార్కెట్లో, స్పాట్ గోల్డ్ ఔన్సుకు 0.23 శాతం పెరిగి 3,668.33 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.55 శాతం పెరిగి 41.90కి చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,11,170 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.1,01,900 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.41లక్షల వద్ద ట్రేడవుతున్నది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

### 320 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. సెప్టెంబర్ 18న నిఫ్టీ 25,400 పైన భారత ఈక్విటీ సూచీలు లాభపడ్డాయి. ఫెడ్ రిజర్వ్ వడ్డీ కోత మార్కెట్లకు కలిసి వచ్చింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,108.92 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,704.92 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 83,141.21 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 320.25 పాయింట్ల లాభంతో 83,013.96 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 93.35 పాయింట్లు పెరిగి 25,423.60 వద్ద స్థిరపడింది. దాదాపు 2,019 షేర్లు లాభపడగా..



1,962 షేర్లు పతనమయ్యాయి. రంగాల వారీగా, ఐటీ ఇండెక్స్ 0.8 శాతం, ఫార్మా ఇండెక్స్ 1.5 శాతం, మెటల్ ఇండెక్స్ 0.3 శాతం, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి, ఆయిల్, మీడియా, క్యాపిటల్ గూడ్స్ సూచీలు ఒక్కొక్కటి 0.3 శాతం వరకు పతనమయ్యాయి. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, సిప్లా, సన్ ఫార్మా ప్రధాన లాభాల పడగా.., కోల్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిశాయి.

## పాక్ తీరుపై ఆగ్రహం.. చర్యలకు సిద్ధమవుతున్న ఐసీసీ




ఆసియా కప్‌లో హ్యాండ్‌షేక్ వివాదాన్ని పెద్దది చేసినందుకు పాకిస్థాన్ మూల్యం చెల్లించుకోనుంది. యూఈఏ తో మ్యాచ్ బాయ్‌కాట్ నుంచి.. టాస్ సమయంలో రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్, కెప్టెన్ సల్మాన్ అఘా వీడియో చిత్రీకరించడం వరకూ ఆ జట్టు నిబంధనలను అధిగమిస్తూ వచ్చింది. అంతటితో ఆగకుండా భారత్‌తో మ్యాచ్‌లో హ్యాండ్‌షేక్ వ్యవహారంపై రిఫరీ తమకు క్షమాపణలు చెప్పారని పీసీబీ తమ పోస్ట్‌లో వెల్లడించింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఐసీసీ పాక్ జట్టుపై చర్యలు తీసుకోనుంది.మెగా టోర్నీలో వరుసగా నిబంధనలను ఉల్లఘించిన పాక్ తీరును నిరసిస్తూ ఐసీసీ సీఈవో సంగోజ్ గుప్తా పాక్ బోర్డుకు లేఖ రాశాడు. ఆసియా కప్‌లో హ్యాండ్‌షేక్ వ్యవహారం తదనంతర పరిణామాలపై పాక్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ సీఈవో లేఖ రాశాడు. 'ప్లేయర్స్, మ్యాచ్ అఫీషియల్స్ ప్రాంతం లో వీడియో తీయడం నిషేధమని తెలిసినా పాక్ మీడియా మేనేజర్ నయీం గిలానీ ఆ తప్పుకు పాల్పడ్డాడు. అందుకు పాక్ జట్టు దోషిగా పరిగణించాల్సి ఉంటుంది' అని ఆ లేఖలో సంగోజ్ గుప్తా పేర్కొన్నాడు.బుధవారం యూఏఈతో మ్యాచ్‌కు ముందు పాక్ కోరినట్టే రిఫరీతో మాట్లాడేందుకు ఐసీసీ అనుమతించింది. టాస్‌కు ముందు కెప్టెన్ సల్మాన్, కోచ్ మైక్ హెసన్‌లు రిఫరీతో మాట్లాడుతుండగా నయీం వీడియో తీశాడు.

## మెరిసిన మెండిస్ ద్వయం..

### సూపర్ 4లో శ్రీలంక, బంగ్లాదేశ్

ఆసియా కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జూలు విదిల్చింది. అఫ్గనిస్థాన్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదేసి గ్రూప్ బీ నుంచి సూపర్ 4కు దూసుకెళ్లింది. తొలి రెండు మ్యాచుల్లో అతికష్టమ్మీద గట్టెక్కిన ఆ జట్టు అఫ్గన్‌పై మాత్రం చెలరేగిపోయింది. భారీ ఛేదనలో ఆదిలోనే కీలక వికెట్లు పడినా.. కుశాల్ మెండిస్(74 నాటౌట్), కమిందు మెండిస్(26 నాటౌట్) అఫ్గన్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేశారు. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన కుశాల్ 17 వ ఓవర్లో సిక్స్, ఫోర్ బాది 17 రన్స్ పిండుకున్నాడు. ముజీబ్ ఓవర్లో కుశాల్ వరుసగా రెండు ఫోర్లతో లంక 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.చావోరేవో పోరులో అఫ్గనిస్థాన్ పోరాడి ఓడింది. మాజీ ఛాంపియన్ శ్రీలంకపై భారీ స్కోర్ చేసిన కాబూలీ టీమ్.. బౌలర్ల వైఫల్యంతో లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఓపెనర్ పథుమ్




నిశాంక(6)ను అజ్మతుల్లా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత నబీ ఓవర్లో కమిల్ మిశారా సైతం వెనుదిరిగాడ. ఆ దశలో కుశాల్ పెరీరా(28), కుశాల్ మెండిస్(74నాటౌట్) కీలక భాగస్వామ్యంతో లంకను నిలబెట్టారు. పెరీరా తర్వాత చరిత్ అలసంక (17) ఇలా వచ్చి అలా వెళ్లాడు. దాంతో.. అఫ్గన్ జట్టు పోటీలోకి వచ్చింది. కానీ, కమింద్ మెండిస్ (26 నాటౌట్)జతగా కుశాల్ రెచ్చిపోయాడు. నూర్ అహ్మద్ వేసిన 17 వ ఓవర్లో సిక్స్, ఫోర్ బాది 17 రన్స్ పిండుకున్నాడు. అనంతరం కమింద్ సిక్సర్.. ముజీబ్ ఓవర్లో కుశాల్ రెండు బౌండరీలతో లంకను సూపర్ 4కు చేర్చాడు. బౌలింగ్ యూనిట్ వైఫల్యంతో అఫ్గన్ జట్టు ఇంటిదారి పట్టగా.. బంగ్లాదేశ్ సూపర్ 4కు దూసుకెళ్లింది.టాస్ గెలిచిన అఫ్గనిస్థాన్ ఆదిలో తడబడినా ఆఖర్లో భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బౌలర్లను కాచుకోలేక టాపార్డర్ వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయిన కాబూలీ టీమ్ మొహమ్మద్ నబీ(60) ఇబ్రహీ జద్రాన్(24) ఇన్నింగ్స్‌తో కోలుకుంది. వంద లోపే కుప్పకూలేలా కనిపించిన జట్టుకు కెప్టెన్ రషీద్ ఖాన్ (24) అండతో నబీ కొండంత స్కోర్ అందించాడు. తనదైన పవర్ హిట్టింగ్‌తో రెచ్చిపోయిన రషీద్ ఔటయ్యాక.. గేర్ మార్చిన నబీ 20వ ఓవర్లో చెలరేగిపోయాడు. వెల్లలాగేకు చుక్కలు చూపిస్తూ వరుసగా 5 సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో.. అఫ్గన్ జట్టు లంకకు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

# స్పోర్ట్స్

## నీరజ్ చోప్రా కల చెదిరింది..

### కాంస్యం చేజార్చుకున్న సచిన్




వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో టైటిల్ నిలబెట్టుకోవాలనుకున్న నీరజ్ చోప్రా కల చెదిరింది. గత సీజన్‌లో విజేతగా నిలిచిన భారత బడిసె వీరుడు ఈసారి దారుణంగా విఫలమయ్యాడు. గురువారం జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో అతడు 85 మీటర్ల మార్క్‌నుఅందుకోలేకపోయాడు. ఐదు ప్రయత్నాల్లోనూ నీరజ్ ఆకట్టుకోలేకపోయాడు.టోక్యో వేదికగా జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగాడు. కానీ.. అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ.. ఈ ఏడాది ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో వెండి పతకంతో మెరిసిన సచిన్ యాదవ్ మాత్రం అదరగొట్టాడు. నీరజ్ జావెలిన్‌ను 85 మీటర్ల దూరం విసరలేకపోయిన చోట సచిన్ ఏకంగా 86 మీటర్ల మార్క్ అందుకొని అబ్బురపరిచాడు. కానీ.. 86.27 మీటర్లతో నాలుగో స్థానంతోనే సరిపెట్టుకున్నాడు. గత ఏడేళ్లలో పోటీపడిన ప్రతి ఈవెంట్లో మెడల్ గెలుపొందిన చోప్రా.. పతకం లేకుండా తిరిగి రావడంఇదే మొదటిసారి.

# రెండు వేలకు మించి ఖర్చుపెట్టను!




అరంగ్రేటం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం హిందీ, తెలుగు భాషల్లో ఈ భామ భారీ చిత్రాల్లో నటిస్తున్నది. అల్లు అర్జున్–అట్లీ కాంబో చిత్రంలో ఈ సొగసరి ఓ కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. వరుస భారీ సినిమాలతో ఆర్థికంగా కోరుకున్న స్థాయికి చేరుకున్నప్పటికీ..ఖర్చు విషయంలో మాత్రం పొదుపు పాటిస్తుందట ఈ అమ్మడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూ సందర్భంగా డబ్బుపై నియంత్రణ ఉండాలంటూ మృణాల్ చెప్పిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.'నాకు ఖరీదైన దుస్తులు కొనడం అస్సలు ఇష్టం ఉండదు. వాటి కోసం ఎంతో ఖర్చుపెడతాం. ఏదో ఒక సందర్భంలో ధరించడం తప్ప అవి ఎక్కువ సమయం బీరువాల్లోనే ఉండిపోతాయి. అందుకే దుస్తుల విషయంలో రెండుమూడు వేలకంటే ఎక్కువగా ఖర్చు చేయను. ఫిల్మ్ ఈవెంట్స్‌కు మాత్రం కాస్త ఖరీదైన డిజైనర్ క్లాత్స్ ధరిస్తాను. అయితే వాటిని అద్దెకు తెచ్చుకుంటాను. అంత డబ్బులు పెట్టి ఎప్పుడూ బట్టలు కొనను' అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

# 21 ఏండ్ల తర్వాత రాబోతున్న అనకొండ..

## ట్రైలర్ చూశారా!




హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ అనకొండ ఫ్రాంచైజీలో మరో చిత్రం రాబోతుంది. ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీలో నాలుగు సినిమాలు రాగా.. సూపర్ హిట్ అందుకున్నాయి. అయితే దాదాపు 21 ఏండ్ల తర్వాత మళ్లీ ఇదే ఫ్రాంచైజీలో అనకొండ అంటూ మరో చిత్రం రాబోతుంది. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఈ ట్రైలర్ చూస్తుంటే.. డాగ్ (జాక్ బ్లాక్), గ్రిఫ్ (పాల్ రుడ్) చిన్ననాటి నుంచి మంచి స్నేహితులు. వీరిద్దరూ కలిసి ఎప్పటికైనా అనకొండ సినిమాను కామెడీ తరహాలో రిమేక్ చేయాలని కలలు కంటుంటారు. అయితే వీరి కలను నిజం చేసుకొవడానికి కొంతమంది బృందంతో కలిసి అమెజాన్ అడవులలోకి వెళతారు. అయితే అమెజాన్ ఫారెస్ట్‌లోకి వెల్లిన అనంతరం వారికి ఒక భారీ అనకొండ ఎదురవుతుంది. దీంతో వారు అక్కడినుంచి ఎలా తప్పించుకున్నారు అనేది సినిమా స్టోరీ. జాక్ బ్లాక్, పాల్ రూడ్ తో పాటు ఈ సినిమాలో సెల్టన్ మెల్లో, డానియేలా మెల్చియర్, తండివే న్యూటన్, స్టీవ్ జాన్ కీలక పాత్రల్లో నటించగా టామ్ గోర్మికన్ దర్శకత్వం వహించాడు. సోనీ పిక్చర్స్ నిర్మించి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తోంది.




# 'ఓజీ'లో ప్రకాశ్ రాజ్.. షాక్ అవుతున్న ఫ్యాన్స్

పవన్‌కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగాసినిమాలో నటించిన ఒక్కొక్క పాత్రను రివీల్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా ఈ సినిమాలో నటుడు ప్రకాశ్ రాజ్ నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ప్రకాశ్ రాజ్ ఇందులో సత్యదాదా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. అయితే గత కొన్ని రోజులుగా ప్రకాశ్ రాజ్ పవన్ కళ్యాణ్ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రకాశ్ రాజ్ ఓజీలో నటిస్తుండటంతో ఫ్యాన్స్ అందరూ షాక్‌కి గురయ్యారు.

# గ్లామర్ గేట్లు ఎత్తేసిన తెలుగమ్మాయి..

## రీతూ వర్మ అదరగొట్టేసిందిగా..



టాలీవుడ్ ఇండస్ట్రీలో అందం, అభినయంతో అడియన్స్ హృదయాలు గెలుచుకున్న హీరోయిన్లలో రీతూ వర్మ ఒకరు. ఈముద్దుగుమ్మ అచ్చతెలుగమ్మాయి.. అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ చిన్నది. ఆమె నటించిన సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి.మొన్నామధ్య మజాకా సినిమాతో మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మకు తెలుగులో అంతగా ఆఫర్స్ రావడం లేదు. మజాకా సినిమా తర్వాత సైలెంట్ అయ్యింది ఈ అమ్మడు. ఆ మధ్య ఓ వెబ్ సిరీస్ చేసింది. కానీ అంతగా ఆకట్టుకోలేదు. తాజాగా నెట్టింట షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.యాక్షన్, కామెడీ సినిమాలు చేస్తూ అలరించిన ఈ ముద్దుగుమ్మకు ఇప్పటివరకు అగ్ర హీరోల సరసన ఛాన్స్ రాలేదు. ప్రస్తుతం తెలుగులో ఓ మల్టీస్టారర్ చిత్రంలో నటిస్తుంది. వరుస సినిమాలతో సక్సెస్ అందుకుంటున్న ఈ బ్యూటీకి.. ఇప్పటివరకు కమర్షియల్ హీరోయిన్ గా గుర్తింపు మాత్రం రాలేదు.చిన్న, మీడియం రేంజ్ హీరోలతోనే సినిమాలు చేస్తుంది. ఇప్పటికే నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంది రీతూ వర్మ. కానీ కమర్షియల్ హీరోయిన్ గా మాత్రం సక్సెస్ కాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. సోషల్ మీడియాలో వరుస ఫోటోషూట్స్ చేస్తుంది.రీసెంట్ గా గ్లామర్ డోస్ పెంచి సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది రీతూ.. తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఓ రేంజ్ లో కామెంట్స్ చేస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492